# రామాయంపేటలో ఘనంగా రేణుకా మాత కల్యాణం

- ముగిసిన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు
- చివరి రోజు మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ షేరీ సుభాష్ రెడ్డి, కంటారెడ్డి తిరుపతిరెడ్డి
- బోనాల ఊరేగింపు, బండ్ల ప్రదర్శన

4




తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, జనవరి 28, 2026 | సంపుటి-2 సంచిక-39 పేజీలు-12
The Largest Readers Local Digital Daily





# మోగిన బల్దియా ఎన్నికల నగారా!

నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్

నేటినుంచి నామినేషన్ల స్వీకరణ

3

మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో నియమావళి అమలు చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంగారెడ్డి జిల్లాలో 11 మున్సిపాలిటీలు, మెదక్ జిల్లాలో 4, సిద్ధిపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలకు సిద్ధిపేట మినహా నాలుగు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 28న నామినేషన్ల స్వీకరణ, 30న చివరి గడువు, 31న నామినేషన్ల స్క్రూటినీ, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11న ఎన్నికలు, ఫిబ్రవరి 12న అవసరమైన చోట రీ పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు, మెదక్ జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో 75 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)




# ప్రభుత్వ భూమి కబ్జాపై.. సిరి సింహగర్జన

రంగంలోకి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

తలొగ్గిన అధికార యంత్రాంగం

ఎస్జీ స్నాక్స్ నిర్మాణాలపై, చర్యలకు రంగం సిద్ధం

అధికార గర్వం.. ధనబలం ఉంటే చాలు ప్రభుత్వ భూములను నమిలేయొచ్చని భావించిన అక్రమార్కుల ఆటలకు 'సిరి పత్రిక' బ్రేక్ వేసింది. చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామ సరిహద్దుల్లో, ప్రభుత్వ సీలింగ్ భూమిని కబళించిన ఎస్ జి స్నాక్స్ కంపెనీ బాగోతాన్ని 'సిరి' పత్రిక ఆధారాలతో సహా వరుస కథనాలతో బట్టబయలు చేసింది. ఈ కథనాల సెగ నేరుగా జిల్లా కేంద్రానికి తాకడంతో, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు రంగంలోకి దిగి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.

డి.జి.శ్రీనివాస శర్మ)
రామాయంపేట, (సిరి న్యూస్)



4



# గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్ధి ఎవరు?

- అభ్యర్థిని ప్రకటించని ప్రధాన పార్టీలు
- మున్సిపల్ చైర్మన్ పీఠంపై పెదివి విప్పని నాయకులు
- ఓసీలకు అనుకూలించని రిజర్వేషన్ తలో దారిలో అభ్యర్థులు
- గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ బీసీ జనరల్

గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ పీఠం బిసి జనరల్ రిజర్వు కావడంతో పోటీదారుల పేర్లు ఎక్కడ ప్రస్తావనకు రావడం లేదు. గతంలో చైర్మన్ పీఠం ఓసి కి వస్తుందని చాలామంది నేనంటే నేను అని ఎన్నికలకు ముందే ప్రచారం సాగినప్పటికీ బిసి జనరల్ రిజర్వ్ కావడంతో ఆశించిన స్థాయిలో ఎవరి పేర్లు వినబడడం లేదు. ఎన్నికల రిజర్వేషన్ రాకముందు నేనంటే నేను అని ప్రధాన పార్టీల నుండి నాయకుల పేర్లు వినిపించాయి రిజర్వేషన్ ప్రకటించడంతో పోటీదారుల మధ్య ఆశించిన స్థాయిలో పోటీ లేదని చెప్పవచ్చు. చైర్మన్ పదవిని ఆశిస్తున్నామని ఎవరు కూడా ప్రకటించడం లేదు.

- గుమ్మడిదల, (సిరి న్యూస్)




5

# పవర్‌గ్రిడ్ బాధితులకు పరిహారం చెల్లింపులో నిర్లక్ష్యం

- రైతుల అభిప్రాయం సేకరించకుండా భూసేకరణ
- రైతు రైతుకు మారిన పరిహారం

**ఝరాసంగం జనవరి 27 సిరి న్యూస్ :** సోలార్ ఎనర్జి ట్రాన్స్ మిషన్ పథకంలో భాగంగా కర్నాటక రాష్ట్రంలోని బీదర్ పీఎస్ నుండి తెలంగాణ రాష్ట్రంలోని మహేశ్వరం డీసీ వరకు 765 కెవి హైటెన్షన్ విద్యుత్ లైన్ రైతుల పొలాలగుండా వెలుతుంది. సంగారెడ్డి జిల్లాలోని నాగల్‌గిద్ద, మనూర్, న్యాల్‌కల్, రాయికోడ్, ఝరాసంగం, మునిపల్లి మండలాల మీదుగా వికారబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఝరాసంగం మండలంలో తుమ్మన్‌పల్లి, నర్సాపూర్, కమాల్‌పల్లి, బొప్పన్‌పల్లి, జీర్లపల్లి, ఛీలెమామిడి, ఏడాకులపల్లి గ్రామాలలో 52 మంది రైతుల భూములతో పాటు కొన్నిచోట్ల ప్రభుత్వ భూములలో టవర్స్ ఏర్పాటు చేస్తున్నారు. టవర్‌లు నాలుగు రకాలుగా ఉంటాయి. 1. సస్పెన్షన్, 2. టెంచన్ లేదా యాంగిల్, 3. టెర్మినల్, 4. ట్రాన్స్‌పొజీషన్‌లుగా టవర్స్ ఏర్పాటు చేస్తారు, వీటి ఎత్తు 15 నుండి 55 మీటర్ల వరకు ఉంటుంది. ఇవి ఏర్పాటు చేసే ప్రదేశం 4 గుంటల నుండి 8 గుంటల వరకు భూమిని ఆక్రమిస్తుంది. ఈ లైన్ వెళ్ళేదారిలో భూమికి నష్టపరిహారంతో పాటు వైర్ ఆక్రమించే ప్రదేశాన్ని కొలిచి దానికి పరిహారం అందించాలి. అలాగే చెట్లు, బోర్‌బావులు, పైప్‌లైన్‌లు, పంటనష్టంతో పాటు లైన్ వేయడానికి వాహనాలు తిరిగినందుకు పాడైన రొడ్లు మరమ్మత్తులు చేయాల్సి ఉంటుంది. ఇవేవి ఇక్కడ చేసినట్లు కనిపించడం లేదు.



## రైతులకు అభిప్రాయం సేకరించకుండా భూసేకరణ

పవర్‌గ్రిడ్ టవర్స్ పనులు 2024 సంవత్సరంలో మండలంలో ప్రారంభమైనాయి. అధికారులు ముందుగా భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయం సేకరించాలి. గ్రామంలో చాటింపు వేయించాలి. రైతులకు నోటీసులు ఇవ్వాలి. గ్రామసభ ఏర్పాటు చేయాలి. ఇవేవి చేయకుండానే సంబందిత పవర్‌గ్రిడ్ సంస్థ నేరుగా రైతుల భూములలో టవర్స్ ఏర్పాటు పనులు చేపట్టింది. విషయం తెలసుకున్న రైతులు సంస్థ ప్రతినిధులు, అధికారులను సంప్రదించి నష్టపరిహారం విషయం అడిగారు. ప్రభుత్వ నియమాల ప్రకారం భూమికి మార్కెట్ విలువకు 2 రేట్ల నుండి 4 రేట్లు అధికంగా చెల్లించడం జరుగుతుందని అధికారులు, సంస్థ ప్రతినిధులు రైతులకు వివరించారు. దీంతో రైతులు ఒప్పుకోలేదు. బహిరంగ



మార్కెట్‌లో భూమి విలువ ఎకరం 50 లక్షల నుండి 60లక్షల వరకు పలుకుతుందని భూమిని ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు తెలిపారు. భూమినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న మాకు టవర్ ఏర్పాటు ప్రదేశంలో భవిశ్యత్తులో ఎలాంటి పంటలు పండవని తీవ్రంగా నష్టపోవలిసిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రైతురైతుకు మారిన పరిహారం

రైతులకు అవగాహన లేని విషయాన్ని ఆసరాగా చేసుకున్న సదరు పవర్‌గ్రిడ్ సంస్థ, అధికారులు ఒక్కోక్క రైతుకు ఒక్కొక్క విదంగా పరిహారం చెల్లిస్తూ పనులు పూర్తి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులకు 3 లక్షలు, ఇంకొంత మందికి 4 నుండి 5 లక్షల వరకు పరిహారం చెలిస్తూ వస్తున్నారని రైతులు వాపోతున్నారు. భూమికి నష్ట పరిహారం విషయంలో తమకు న్యాయం జరగడం లేదని మండలానికి చెందిన రైతులు పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందని రైతులు భావోద్వేగానికి గురౌతున్నారు. చివరకు రైతులతో మాట్లాడిన సదరు సంస్థ ప్రతినిధులు ఎలాంటి హామి పత్రం రాయకుండా నోటిమాటగా 15 లక్షల వరకు నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు నమ్మబలికినట్లు వారు తెలిపారు. ఇప్పుడు ఈ మొత్తం రైతులకు అందుతాయో లేదోనని రైతులు డైలామాలో ఉన్నారు. ఇప్పటి వరకు రెండు పంటలు నష్టపోవలిసి వచ్చిందని అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



# తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తూప్రాన్ జనవరి 27 సిరి న్యూస్** ః తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం రోజు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్ కు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మున్సిపల్ ఎలక్షన్స్ నామినేషన్లకు సంబంధించిన విషయాలను వివరించారు. తూప్రాన్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి తాహాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల యొక్క నియమనిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కీలకమైన అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కలిసి 150 పోలింగ్ కేంద్రాలు,75 వార్డులు ఉన్నాయన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.








# మోగిన బల్దియా ఎన్నికల నగారా!

## నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

## అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్

## నేటినుంచి నామినేషన్ల స్వీకరణ

**మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో నియమావళి అమలు చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంగారెడ్డి జిల్లాలో 11 మున్సిపాలిటీలు, మెదక్ జిల్లాలో 4, సిద్దిపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలకు సిద్దిపేట మినహా నాలుగు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 28న నామినేషన్ల స్వీకరణ, 30న చివరి గడువు, 31న నామినేషన్ల స్క్రూటినీ, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11న ఎన్నికలు, ఫిబ్రవరి 12న అవసరమైన చోట రీ పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు, మెదక్ జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో 75 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

### సంగారెడ్డి జిల్లాలో ఇలా...

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 11 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను 16,450 మంది ఓటర్లు, గడ్డపోతారంలో 18 వార్డులకు గాను 11,983 మంది ఓటర్లు, గుమ్మడిదల మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను 23,926 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే ఇంద్రేశం మున్సిపాలిటీలో 18 వారులకు గాను 13,140, ఇస్నాపూర్‌లో 26 వార్డులకు గాను 35,835 మంది, జిన్నారంలో 20 వార్డులకు గాను 12,475, కోహీర్ మున్సిపాలిటీలో 16 వార్డులకు గాను 10,832, నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 17,675 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే సదాశివపేటలో 26 వార్డులకు గాను 36,982 ఓటర్లు, సంగారెడ్డిలో 38 వార్డులకు గాను 83,668, జహీరాబాద్ మున్సిపాలిటీలో 37 వార్డులకు గాను 78,819 మంది ఓటర్లు ఉన్నారు.

### సిద్ధిపేట జిల్లాలో ఇలా...

సిద్ధిపేట జిల్లాలో ఎన్నికల కోలాహలం మొదలైంది. జిల్లాలోని సిద్ధిపేట, దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలు ఉండగా సిద్ధిపేట మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగియలేదు. దాంతో ఈ దశలో ఎన్నికలు జరగడం లేదు. గజ్వేల్ మున్సిపాలిటీలో 46739 ఓటర్లకుగాను మహిళలు 24 001, పురుషులు 22738, దుబ్బాక మున్సిపాలిటీలో 21341 ఓటర్లకుగాను మహిళలు 11117, పురుషులు 10224, చేర్యాలలో 137 77 ఓటర్లకుగాను, మహిళలు 7 119, పురుషులు 6658, హుస్నాబాద్ లో 19227 ఓటర్లకుగాను, మహిళలు 9878, పురుషులు 9348 చొప్పున ఓటర్లు ఉన్నారు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి.

### బలాబలాలపై మల్లగుల్లాలు...

నోటిఫికేషన్ విడుదల కావడంతో ప్రధాన పార్టీల నుండి పోటీ చేసే అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తమ అభ్యర్థులను కొన్నిచోట్ల ప్రకటించారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు చైర్మన్ అభ్యర్థులను ఇప్పటికే జగ్గారెడ్డి ప్రకటించారు. అంతేగాకుండా జిల్లాలోని 11 మున్సిపాలిటీలకు మెదక్ పార్లమెంట్ పరిధిలో మంత్రి వివేక్ ఇంచార్జిగా ఉన్నారు. అలాగే జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో మంత్రి అజారుద్దిన్ ఇంచార్జిగా ఉన్నారు. తమకే టికెట్టు ఖాయమని నమ్మినవారు ఇప్పటికే వార్డుల్లో ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇక బీఆర్ఎస్ పార్టీ సైతం అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఇక బీజేపీ మాత్రం అభ్యర్థుల వేటలో పడింది. ఏదిఏమైనా ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడంతో మున్సిపాలిటీల్లో రాజకీయ, ఎన్నికల వేడి ప్రారంభమైందని చెప్పవచ్చు.

### సిద్ది పేటలో గులాబీని ఢీకొట్టేనా ?

గులాబీ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు కలిసొస్తాయా అనేది చర్చనీయాంశంగా మారింది. గజ్వేల్ నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించగా, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ఇదే నియోజకవర్గంలో ఉన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నం ప్రభాకర్ మంత్రిగా కొనసాగుతున్నారు. చేర్యాల మున్సిపాలిటీలో జనగామ డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇదే మున్సిపాలిటీలో నివాసం ఉంటారు. దుబ్బాకలో మూడు పార్టీలు బహబహుగా ప్రచారం కొనసాగిస్తున్నాయి. ప్రస్తుతం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు బీజేపీ ఎంపీగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండగా ఈ నియోజకవర్గంలో మాజీ మంత్రి ముత్యంరెడ్డి కొడుకు నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. జిల్లాలో మూడు పార్టీల బలాబలాలు చూసుకునేందుకు సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ కంచుకోటను తిరిగి దక్కించుకుంటుందా లేక అధికారంలో ఉన్న కాంగ్రెస్ దక్కించుకుంటుందా, బిజెపి బోని కొడుతుందా అనే చర్చ జోరుగా సాగుతుంది.

### ఎన్నికల నోటిఫికేషన్ ఇలా...

**జనవరి 28న...నామినేషన్ల స్వీకరణ**
**జనవరి 30న...నామినేషన్ల చివరి గడువు**
**జనవరి 31న...నామినేషన్ల పరిశీలన**
**ఫిబ్రవరి 3న...నామినేషన్ల ఉపసంహరణ**
**ఫిబ్రవరి 11న...మున్సిపల్ ఎన్నికలు**
**ఫిబ్రవరి 12న...అవసరమైతే రీ పోలింగ్**
**ఫిబ్రవరి 13న...ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు**









# ప్రభుత్వ భూమి కబ్జాపై..
# సిరి సింహగర్జన

### రంగంలోకి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
### తలొగ్గిన అధికార యంత్రాంగం
### ఎస్జీ స్నాక్స్ నిర్మాణాలపై, చర్యలకు రంగం సిద్ధం

**అధికార గర్వం.. ధనబలం ఉంటే చాలు ప్రభుత్వ భూములను నమిలేయొచ్చని భావించిన అక్రమార్కుల ఆటలకు 'సిరి పత్రిక' బ్రేక్ వేసింది. చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామ సరిహద్దుల్లో, ప్రభుత్వ సీలింగ్ భూమిని కబళించిన ఎస్ జి స్నాక్స్ కంపెనీ బాగోతాన్ని 'సిరి' పత్రిక ఆధారాలతో సహా వరుస కథనాలతో బట్టబయలు చేసింది. ఈ కథనాల సెగ నేరుగా జిల్లా కేంద్రానికి తాకడంతో, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు రంగంలోకి దిగి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.**

డి.జి.శ్రీనివాస శర్మ)
రామాయంపేట, (సిరి న్యూస్)

### నిద్ర మత్తు వదిలిన యంత్రాంగం.. ఎమ్మెల్యే ఆగ్రహం

ఇప్పటివరకు అక్రమ కట్టడాలు జరుగుతున్నా కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించిన ఆయన, వెంటనే ఆ కట్టడాలను సీజ్ చేసి, నేలమట్టం (డిస్మంటల్) చేయాలని జిల్లా కలెక్టర్‌ను కరాఖండిగా ఆదేశించారు. ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర రిపోర్టు ఇవ్వాలని తహసీల్దార్‌కు అల్టిమేటం జారీ చేశారు.

### 'సిరి' కథనమే కళ్లు తెరిపించింది..

మంగళవారం స్వయంగా రామాయంపేట సిరి పత్రిక విలేఖరి డి.జి. శ్రీనివాస శర్మకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కామారంలో జరుగుతున్న భూ కబ్జా విషయం నా దృష్టికి రాలేదని, సిరి పత్రికలో వస్తున్న వరుస కథనాలు చూశాక వాస్తవాలు అర్థమయ్యాయని తెలిపారు. ఇంత సాహసంగా కథనాలు రాసి ప్రభుత్వ భూమిని కాపాడిన పత్రికను ఆయన అభినందిస్తున్నట్లు తెలిపారు. అక్రమార్కులు ఎంతటి వారైనా, ఏ పార్టీ వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు."

### నేటి నుంచే 'బుల్డోజర్' యాక్షన్!

ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు ఇప్పుడు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. బుధవారం ఉదయం నుంచే ఎస్ జి స్నాక్స్ కంపెనీ అక్రమ నిర్మాణాలపై యాక్షన్ ప్లాన్ షురూ కానుంది. ఇల్లీగల్ పనులను అడ్డుకోవడమే కాకుండా, కబ్జాకు సహకరించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేయడంతో స్థానిక కబ్జాదారుల గుండెల్లో వణుకు మొదలైంది. ప్రజా పక్షాన నిలబడి, అక్రమార్కుల అరాచకాలను ఎండగట్టిన "'సిరి పత్రిక"పై ఇప్పుడు సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.



# రామాయంపేటలో ఘనంగా రేణుకా మాత కల్యాణం

- ముగిసిన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు
- చివరి రోజు మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ షేరీ సుభాష్ రెడ్డి,కంటారెడ్డి తిరుపతిరెడ్డి
- బోనాల ఊరేగింపు, బండ్ల ప్రదర్శన

**రామాయంపేట ,జనవరి 27 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మల్లికార్జున స్వామి (మల్లన్న)జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం రేణుక మాత కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాల ఊరేగింపు, సాయంత్రం బండ్ల ప్రదర్శన నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తడంతో ఆలయ ప్రాంగణమంతా జన సంద్రంగా మారింది. భక్తులకు ఎలాంటి అసౌకార్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. చివరి రోజు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి, రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,pacs మాజీ చైర్మన్ బాధే చంద్రం తో పాటు యాదవ సంఘం సదర్ సంఘం అధ్యక్షులు బసనపల్లి సత్యనారాయణ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బేడ సంఘాల అధ్యక్షులు ఎర్రగొల్ల రమేష్ యాదవ్ తాడెం మల్లయ్య యాదవ్, బసన్నపల్లి రాజు యాదవ్, అన్నమైన పోచయ్య యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రగొల్ల కిషన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దోరగొల్ల దుర్గయ్య యాదవ్, కోశాధికారి గాయంతి శ్రీశైలం యాదవ్, యాదవ సంఘం నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.










# గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి ఎవరు?



- అభ్యర్థిని ప్రకటించని ప్రధాన పార్టీలు
- మున్సిపల్ చైర్మన్ పీఠంపై పెదివి విప్పని నాయకులు
- ఓసీలకు అనుకూలించని రిజర్వేషన్ తలో దారిలో అభ్యర్థులు
- గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ బీసీ జనరల్

**గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ పీఠం బిసి జనరల్ రిజర్వు కావడంతో పోటీదారుల పేర్లు ఎక్కడ ప్రస్థానకు రావడం లేదు. గతంలో చైర్మన్ పీఠం ఓసి కి వస్తుందని చాలామంది నేనంటే నేను అని ఎన్నికలకు ముందే ప్రచారం సాగినప్పటికీ బిసి జనరల్ రిజర్వ్ కావడంతో ఆశించిన స్థాయిలో ఎవరి పేర్లు వినబడడం లేదు. ఎన్నికల రిజర్వేషన్ రాకముందు నేనంటే నేను అని ప్రధాన పార్టీల నుండి నాయకుల పేర్లు వినిపించాయి రిజర్వేషన్ ప్రకటించడంతో పోటీదారుల మధ్య ఆశించిన స్థాయిలో పోటీ లేదని చెప్పవచ్చు. చైర్మన్ పదవిని ఆశిస్తున్నామని ఎవరు కూడా ప్రకటించడం లేదు.**

- గుమ్మడిదల, (సిరి న్యూస్)

### అనుకూలించని రిజర్వేషన్ తలో దారిలో అభ్యర్థులు

గుమ్మడిదల మున్సిపాలిటీలో 22 వార్డులుగా ఏర్పాటు చేయగా రిజర్వేషన్లు అనుకున్న విధంగా రాకపోవడం వల్ల పోటీ చేసే అభ్యర్థుల సైతం ఎవరి దారిని వారు చూసుకొని అనుకూలమున్నా లేకున్నా రిజర్వేషన్ బట్టి ఆ ప్రాంతంలో పోటీకి దిగుతున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పారిశ్రామిక వాడ ప్రాంతం కావడంతో ఇక్కడి ఓటర్ల నాడీని తెలుసుకోలేక పోవలసిన పరిస్థితి ఎదురవుతుంది. డబ్బులను లక్షలలో ఖర్చుపెట్టిన ఎవరు గెలుస్తామని ధీమా కూడా లేకుండా పోయింది. రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో పోటీ చేయాలని గట్టి పట్టుదలతో ఉన్న అభ్యర్థులు వారి ప్రాంతాన్ని విడిచి వేరే ప్రాంతంలో సైతం పోటీలకు దిగుతున్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీకి రిజర్వ్ కావడంతో జనరల్ అభ్యర్థులు వారి కౌన్సిలర్ పదవిని గెలుచుకోవాలని ఆశతో వారి వార్డుల పైనే ప్రధాన దృష్టిని కేటాయిస్తున్నారు. ఎవరు చైర్మన్ పదవిని ఆశిస్తున్నామని ప్రకటిస్తే వారు ఎన్నికలలో ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని ఎవరు కూడా ముందుగా పేరును ప్రకటించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. చైర్మన్ పదవి ముందుగా ప్రకటించకపోవడం వల్ల మిగతా కౌన్సిలర్లను గెలిపించుకునే బాధ్యత ఎవరిపై లేకుండా ఎవరికి వాళ్లే సొంత డబ్బులతో గెలవాలని ఆలోచిస్తున్నట్లు వినిపిస్తున్నాయి.

### పార్టీ అభ్యర్థులలో ఉత్కంఠత– బీఫామ్ ఎవరెవరిస్తుందో వేచి చూడాల్సిందే

నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో ప్రధాన పార్టీలలో ఏ అభ్యర్థికి బి ఫాం వస్తుందని ఉత్కంఠత నెలకొన్నది. ప్రతి వార్డులో ప్రతి పార్టీ నుండి ఒకరి నుండి 5 మంది వరకు పోటీ చేస్తామని పేర్లను పార్టీ ప్రధాన నాయకులకు ఇవ్వడం జరిగింది. ఎవరి పేరును ప్రకటిస్తూ విడుదల చేస్తారో నని అభ్యర్థులలో ఉత్కంఠత నెలకొన్నది. పోటీ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామంటూ తమ పేర్లను ప్రకటించాలని ప్రధాన పార్టీ నాయకులకు వారికి తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నారు. బడా నాయకులతో వార్డులలో తన పేరును ప్రకటిస్తూ బీఫామ్ ఇవ్వాలని రాష్ట్రస్థాయి నాయకులతో ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు తెలిసింది. కేవలం మూడు రోజులు నామినేషన్ల స్వీకరణకు తేదీలను ప్రకటించడం మూలాన ఎవరి పేరు ప్రకటిస్తారనేది వేచి చూడాల్సిందే. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులు మాత్రమే కౌన్సిలర్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.



# రాయసముద్రం చెరువును సుందరీకరిస్తాం



- బీహెచ్ఈఎల్ యాజమాన్యంతో మాట్లాడి సమస్యలన్ని పరిష్కరిస్తాం
- హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్



**రామచంద్రాపురం(సిరి న్యూస్ 27) :** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువును సందరీకరిస్తాం అని హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్ తెలిపారు. మంగళవారం రాయసముద్రం చెరువును, అలుగులు, ఇన్‌లెట్, అవుట్‌లెట్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామసముద్రం చెరువు పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉందని, బీహెచ్ఈఎల్ యాజమాన్యంతో మాట్లాడి అక్కడున్న సమస్యలను పరిష్కరించి రాయసముద్రం చెరువును సుందరీకరిస్తామని తెలిపారు. రాయసముద్రం చెరువును ఒక నీటి వనరుగా మాత్రమే చూడకుండా.. స్థానికులకు చక్కని ఆహ్లాదాన్ని పంచే విధంగా వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ప్లే ఏరియాలు, పార్కులు, వ్యాయామ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వలస పక్షులకు కూడా నిలయంగా మారిన ఈ చెరువును పూర్తి స్థాయిలో కాపాడుకోవాలని ఆయన కోరారు. తెల్లాపూర్ మేళ్ల చెరువు ఎఫ్టీఎల్, బఫ్ఫర్ జోన్‌లో మట్టిని నింపిన ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ వెంటనే అక్కడ మట్టిని తొలగించాలని అదికారులను ఆదేశించారు. రాజు యాదవ్ అనే వ్యక్తి ఇప్పటికైనా స్పందించకపోతే క్రిమినల్ కేసలు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్, సీఐ జగన్నాద్, రాంచంద్రారెడ్డి కాలనీ అధక్షులు వెన్నవరం మల్లారెడ్డి, వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు కాపాడే అంబులెన్స్‌కు రోగం వస్తే ఎలా!

- సంవత్సర కాలంగా నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్
- ప్రాణాలు కాపాడే అంబులెన్స్ ను వినియోగంలోకి రావాలని గ్రామస్తుల ఆవేదన

**గుమ్మడిదల, జనవరి 27 (సిరి న్యూస్) :** అవసర పరిస్థితుల్లో మనిషి ప్రాణాన్ని కాపాడే ఈ అంబులెన్స్ కి రోగం వస్తే ఎలా... గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయం ముందు, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ప్రక్కన ఉన్న అంబులెన్స్ రోగులకు వినియోగంలో లేకుండా పోయింది. ఈ అంబులెన్స్ కె రోగం వస్తే ఎలా ఈ అంబులెన్స్‌ను వినియోగం లోకి తీసుకోవచ్చేది ఎవరు అన్న సందేహాలు గ్రామస్తులలో వస్తున్నాయి. ఈ అంబులెన్స్ ప్రస్తుతం గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యా లయం పరిధిలో ఉన్నది. అన్నారం గ్రామపంచాయతీకి సిఎస్ఆర్ నిధుల ద్వారా మోల్డ్ టెక్ పరిశ్రమ అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడేందుకు గ్రామ పంచాయతీకి అందజేసింది. అన్నారం గ్రామ పంచాయతీ పోయి గుమ్మడిదల మున్సిపాలిటీగా మారిన తర్వాత చాలా రోజులు అన్నారం గ్రామంలో నిరుపయోగంగా ఉన్నది. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్నవారిని లేదా గాయపడిన వారిని, ప్రథమ చికిత్స అందిస్తూ వేగంగా ఆసుపత్రికి తరలించ డానికి ఉపయోగపడే అంబులెన్స్ ఎందుకు పనికి రాకుండా వృధాగా పోతుంది. ఈ అంబులెన్స్ మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్నప్పటికీ ఎందుకు పనికి రాకుండా పోయింది. ఈ విషయమై మున్సిపాలిటీ అధికారులు విలువైన ప్రాణాలు కాపాడేందుకు వినియోగంలోకి తీసుకురావాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే ప్రదానం

**పటాన్ చెరు, జనవరి 27 (సిరి న్యూస్) :** అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయం అని స్థానిక ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం నాడు ఆయన బీరం గూడ లో నూతనంగా నిర్మించ తలపెట్టిన విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల అదనపు గదికి కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ తో కలిసి శంకఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని వర్గాల వారికీ సంక్షేమ ఫలాలు అందించాలని కృత నిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న వీరి కార్యాలయము పై అంతస్తు లో నూతన గది నిర్మాణం చేపట్టాలని నిర్ణయించి ఆ మేరకు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి, పరమేశ్ యాదవ్, లైన్స్ క్లబ్ జోనల్ చైర్మెన్ బి.వెంకటేశ్వర్లు, రాజు, విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు మోహన్ రెడ్డి, పోచయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, బసవ రాజు, ఏం మధుసూదన శర్మ, ఎస్ పోచయ్య, బుచ్చి రెడ్డి, ప్రవీణా రెడ్డి, ఆర్ ప్రకాష్, మనోహర్, వీరేశం, కే విఠలాచారి, పలువురు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీడీవో కార్యాలయంలో

# మున్సిపల్ నామినేషన్ల స్వీకరణ

- నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు: కమిషనర్ దశరథ




**గుమ్మడిదల, జనవరి 27 (సిరి న్యూస్) :** ఫిబ్రవరి 11వ తేదీన జరిగే గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలకు 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించడం జరిగింది. దీంతో మొదటి సారిగా గుమ్మడిదల మున్సిపాలిటీకి జరిగే ఎన్నికలలో 22 వార్డులను ఏర్పాటు చేయగా పోటీ చేసే అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను గుమ్మడిదల మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం రోడ్డుకు ప్రక్కన ఉండడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడమే కాకుండా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. గ్రామానికి దూరంగా ఉన్న అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి అనువైన స్థలంతో పాటు వాహన పార్కింగ్ కూడా ఎలాంటి ఇబ్బంది కలగదు. ఈ గుమ్మడిదల మున్సిపాలిటీకి గుమ్మడిదల గ్రామంతో పాటు బొంతపల్లి వీరన్న గూడెం, దోమడుగు, అన్నారం గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు సైతం మండల అభివృద్ధి కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయవలసి ఉంటుంది

**నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ చర్యలు**
**మున్సిపల్ కమిషనర్ దశరథ**

గుమ్మడిదల మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలకు ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్ పత్రాలు స్వీకరించే ప్రక్రియలో భాగంగా ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ దశరథ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డులను బట్టి టేబుల్స్ ఏర్పాటు చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మూడు రోజులపాటు నామినేషన్లను స్వీకరించడం జరుగు తుందని ఆయన తెలిపారు.

## ఈ గుమ్మడిదల బడి బాధ్యత ఎవరిది

- వృధాగా పోతున్న నీరు
- పట్టించుకునే వారే లేరా



**గుమ్మడిదల, జనవరి 27 (సిరి న్యూస్) :** మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలోని ప్రాథమిక పాఠశాల బడి బాధ్యత ఎవరిది అన్న సందేహం నెలకొంటుంది. పాఠశా లలో ఏర్పాటు చేసిన బోరు ఎవరు ఇష్టం వచ్చిన సమయంలో వారు వేయడం మూలాన పాఠశాల భవనం పైన ఏర్పాటు చేసిన ట్యాంకు నిండిపోయి భవనం మొత్తం తడుచుకుంటూ నీరంతా రోడ్డుపై వృధాగా పోతున్నాయి. ప్రతిరోజు ఈ తంతు కొనసా గుతూనే ఉన్న ఎవరు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇలా నీరు వృధా పోవడమే కాకుండా భవనం తడవడం మూలాన నాణ్యత కోల్పోయే అవకాశం ఉంది. అదే కాకుండా రోడ్డుపై పోయే వాహన దారులకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. ఈ విషయ మై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నల్లత్రాచు నుండి ఉపాధ్యాయుడికి

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**న్యాల్ కల్, జనవరి 27 (సిరి న్యూస్) :** వివిధ రకాల సర్పాల్లో అత్యంత విషపూరిత మైనది, పెను ప్రమాదమైనది, నిమిషాల్లో ప్రాణాలను హరించేది నల్లత్రాచు (కింగ్ కోబ్రా) సర్పం. అత్యంత ప్రమాదక రమైన నల్లత్రాచు పాము నుండి ఓ ప్రభుత్వ ఉపాధ్యా యుడికి తృటిలో ప్రాణాపాయం తప్పిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. బాధిత ఉపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... న్యాల్ కల్ మండలం, చాల్కి ప్రాథమిక పాఠశాలలో మనూర్ మండలం, బెల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శంకర్ గత ఏడాదిన్నరకు పైగా న్యాల్ కల్ మండలంలోని చాల్కి ప్రాథమిక పాఠశాలలో ఉపా ధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. పాఠశాల ఆవరణలో శౌచాలయాల సౌకర్యం లేని కారణంగా మంగళవారం ఉదయం పాఠశాలకు కొద్ది దూరంలో ఉన్న స్మశాన వాటిక ఆవరణలో బహిర్భూమి కోసం వెళ్లాడు. బహిర్భూమి ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా నల్ల త్రాచు (కింగ్ కోబ్రా) పామును గుర్తించక పామును తొక్కడంతో ఒక్కసారిగా బుసలు కొట్టి ఒక్కసారిగా "షూ"కు కాటు వేసింది. ఉపాధ్యాయుడు శంకర్ తీవ్ర భయాందోళనలతో "నల్ల త్రాచు" పాము ముఖద్వారం పై "షూ" వేసుకున్న రెండు కాళ్ళతో బలంగా పామును తొక్కడంతో పాము మృత్యువాత పడింది. విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థునులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణాలు శిథిలమై, అసంపూర్తిగా, వృధాగా మారిన కారణంగానే మల, మూత్ర విసర్జన కోసం బహిర్భూమికి వెళ్లాల్సి వస్తుందని బాధిత ఉపాధ్యాయుడు శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి రాజేష్ రెడ్డికి ఘటనా స్థలంలోనే పాము కాటు నుండి తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ మేరకు బాధిత ఉపాధ్యాయుడు శంకర్.. మండల విద్యాధికారి మారుతి రాథోడ్, ఎంపీడీఓ గుప్త, పీఆర్ ఏఈ మహేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ లకు పాఠశాల ఆవరణలో నెలకొన్న పారిశుద్ధ్య లోపం, అసౌకర్యంగా, అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణాలు, తదితర సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న పీఆర్ ఏఈ మహేష్, స్థానిక కార్యదర్శి రవికుమార్ లు పాఠశాల ఆవరణలో నెలకొన్న సమస్యలను నేరుగా పరిశీ లించారు.





# చట్ట ఉల్లంఘన తగదు




■ ఆతిథ్య ఉపన్యాసంలో
స్పష్టీకరించిన డాక్టర్ అర్షియా సేథి

**పటాన్ చెరు, జనవరి 27, (సిరి న్యూస్) :** చట్టాలను మనం గౌరవిస్తే, అవి మనకు చట్టపరమైన రక్షణలను కల్పిస్తాయని, చట్ట ఉల్లంఘన తగదని ఫుల్ బ్రైట్ ఫెలో (రెండుసార్లు), విద్యావేత్త, కేఆర్ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, అన్ మ్యూట్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ అర్షియా సేథి స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు విభాగం ఆధ్వర్యంలో 'మౌనాన్ని వీడడం: నేటి భారతదేశంలో కళలు, చట్టం' అనే అంశంపై ఆమె మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ సేథీ మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) గురించి సమగ్రమైన అవలోకనాన్ని అందించారు. ముఖ్యంగా సాహిత్య, సంగీత రచనలలో కాపీరైట్, భౌగోళిక సూచనలు (జీఐ), సంబంధిత మినహాయింపుల పై దృష్టి సారించి, అనేక చారిత్రాత్మక న్యాయ కేసుల ద్వారా తన వాదనలను వినిపించారు. ఐపీఆర్ అనేవి పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళా రంగాలలో మేధో కార్యకలాపాల నుంచి ఉత్పన్నమయ్యే సృజనలను రక్షించే చట్టపరమైన హక్కులని ఆమె వివరించారు. ఉద్యోగ కల్పన, ఆదాయ సృష్టి, ఆర్థిక వృద్ధిలో వాటి కీలక పాత్రను ఆమె విశదీకరించారు. డాక్టర్ సేథీ కాపీరైట్, ట్రేడ్ మార్కులు, సాహిత్య దొంగతనం, పైరసీ వంటి మేధో సంపత్తి హక్కుల ముఖ్య రూపాలను వివరించారు. అలాగే, ప్రింట్, కొత్త మీడియా, కళలు, ప్రసార మాధ్యమాలు, చలన చిత్రాలు, నాటక కళలు, సంగీతం వంటి రంగాలను సృజిస్తూ, 1957 కాపీరైట్ చట్టం, దాని 2012 సవరణల గురించి చెప్పారు. కాపీరైట్ ను 'హక్కుల సమూహం'గా ఆమె అభివర్ణించారు. ప్రచురించిన, ప్రచురించని అసలైన రచనలకు ఇది వర్తిస్తుందని, ఇందులో సానుకూల, ప్రతికూల హక్కులుంటాయని చెప్పారు. కష్టం, సృజనాత్మకత సూత్రాలతో పాటు వాస్తవికత యొక్క పరీక్షలను ఆమె వివరించారు. కళా సంప్రదాయాలలో గురువుల హక్కులను, రచనలు గౌరవం పొందుతున్నప్పటికీ, ఏ వ్యక్తి కూడా ఒక కళారూపంపై గుత్తాధిపత్యాన్ని హక్కును కోరలేరని డాక్టర్ సేథీ స్పష్టీకరించారు. కాపీరైట్ కు మినహాయింపుల ను వివరిస్తూ, కళాకారుల నైతిక హక్కులు, క్రియేటివ్ కామన్స్, సక్రమ వినియోగం, కాపీరైట్ గడువు తీరి పోవడం వంటి అంశాలను డాక్టర్ సేథీ చర్చించారు. తొలుత, కార్యక్రమ సమన్వయకర్త వైష్ణవి అతిథిని స్వాగతించి, సభికులకు పరిచయం చేశారు. లలిత, ప్రదర్శన కళల విభాగానికి చెందిన డాక్టర్ లలిత సింధూరి, డాక్టర్ ఆదిశేషయ్య అతిథిని జ్ఞాపికతో సత్కరించారు.

# బీఆర్ఎస్ రెండో విడతగా 8 మంది అభ్యర్థుల ప్రకటన



**సదాశివపేట. జనవరి 27 (సిరీ న్యూస్) :** సదాశివపేట పట్టణంలో విలేకరుల సమావేశంలో పట్టణ మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షకులు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, సఫాన్ దేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాల పట్ల విసిగిపోయారని వారి మాటలు నమ్మే పరిస్థితి లేదని ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితిలో పార్టీ ఉందని, మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి హామీలు ఇచ్చిన నమ్మకూడదని అన్నారు. సపనదేవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చలేదని, ఇప్పుడు ఎలాంటి హామీలు ఇచ్చిన ప్రజలు వినడానికి సిద్ధంగా లేరని విద్యార్థులకు 5 లక్షల గ్యారెంటీ కార్డు ఇప్పటికి ఒకరికి కూడా ఇవ్వలేదని, తులం బంగారం ఎవరికి ఇవ్వలేదని, 2500 పెన్షన్ ఒకరికి కూడా ఇవ్వలేదని అన్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు మొదటి విడతగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 8 మంది కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. మిగిలిన అభ్యర్థుల జాబితాను రేపు లేదా ఎల్లుండి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ నాయకులు వస్తే ప్రజల నిలదీయడానికి సిద్ధంగా ఉన్నామని బిక్షపతి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గడప గడపకు బాకీ కార్డులు పంపిణీ చేస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా కోల్పోయిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్, మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు కలీం పటేల్, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంజయ్య, మాక్సూద్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్ హుస్సేన్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆత్మకూరు నాగేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రకటించిన టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వివరాలు కింది విధంగా ఉన్నాయి. 2 .వార్డ్ పాండు నాయక్ 5 రజియా బేగం 6 నాగుల మానెమ్మ 10 సాతాని శ్రీశైలం 15 నాసిర్ 17 కమిల్ అన్సార్ 20 ఆకుల మంజుల శివకుమార్ 22 వడ్ల మహేశ్వరి వీరేశం

## దొంగ ఓట్లు నమోదు చేసిన
# వారిపై చర్యలు తీసుకోవాలి



**సదాశివపేట. జనవరి 27 (సిరి న్యూస్) :** సదాశివపేట మున్సిపల్ పరిధిలోగల ఇతర గ్రామస్తుల దొంగ ఓట్లు నమోదు చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు సదాశివపేటలోని సీఐ వెంకటేశంకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. స్థానిక మున్సిపల్ ఎలక్షన్లకు సంబంధించి ఓటర్ లిస్ట్ ప్రచూరింపబడినది. అట్టి ఓటర్ లిస్ట్ యందు భారీ ఎత్తున దొంగ ఓట్లు గలవు. అనగా స్థానికేతర వ్యక్తుల వ్యక్తుల ఓటర్ జాబితా ఓటర్ జాబితాలో చాలా నమోదు కావడం జరిగింది. జరగబోయే స్థానిక ఎలక్షన్లో వారిని కట్టడి చేయాలని కోరడం జరుగుతుంది.వార్డ్ నెంబర్ 4-650 వార్డ్ నెంబర్ 6-400 వార్డ్ నెంబర్ 8-80 వార్డ్ నెంబర్ 10-50 వార్డ్ నెంబర్ 11-250 వార్డ్ నెంబర్ 14-60 వార్డ్ నెంబర్ 15-100 వార్డ్ నెంబర్ 16-90 వార్డ్ నెంబర్ 17-30 వార్డ్ నెంబర్ 18-40 వార్డ్ నెంబర్ 19-28 వార్డ్ నెంబర్ 20-19 వార్డ్ నెంబర్ 21-8 వార్డ్ నెంబర్ 21-80 వార్డ్ నెంబర్ 22-120 వార్డ్ నెంబర్ 23-70 వార్డ్ నెంబర్ 24-250 వార్డ్ నెంబర్ 26-40 పైన తెలిపిన వాడి యందు ఓట్ల సంఖ్యను వివరంగా తెలుపడం జరిగింది. మీరు పూర్తిస్థాయిలో సమాచారం తీసుకుని వారిపై తగు చర్యలు తీసుకోగలరు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర, గుండు రవి, నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, రాయపాడు రమేష్, బిట్ల ప్రేమ్ కుమార్, భరత్, రహమత్, తన్వీర్, వాజీద్, మజీద్, మోహిస్ తదితరులు పాల్గొన్నారు.

# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా




**జహీరాబాద్ జనవరి27 (సిరి న్యూస్)** : తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగడం తో ఎన్నికలపై సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రజల్లో నెలకొన్న సంధిగ్ధాత కు తెరపడింది. జహీరాబాద్ పట్టణం తో పాటు విలీన గ్రామాలలో కలిపి మొత్తం 37వార్డులలో ఎన్నికలు జరగనుండగ, మొత్తం 78,819మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. చైర్మన్ స్థానం బీసీ జనరల్ కు రిజర్వు కావడం తో ఈ సారి చైర్మన్ స్థానం కోసం బీసీ నాయకులు పోటీపడనున్నారు. జనరల్ స్థానాల్లో సైతం బీసీ లు పోటీపడ నున్నట్లు తెలుస్తోంది. ఎస్టీ లకు ఒకటి, ఎస్సీ లకు నాలుగు, బీసీ లకు 13 స్థానాలు కేటాయించగ, అన్ రిజర్వుడ్ స్థానాలు జనరల్ కు తొమ్మిది, మహిళలకు 10స్థానాలు రిజర్వు అయ్యాయి. అయితే జహీరాబాద్ మున్సిపాలిటీ కి 2014 జూన్ లో ఎన్నికలు జరిగి, 2019 జూన్ తో గడువు తీరిపోగా, ఆ తరువాత జహీరాబాద్ మున్సిపాలిటీ లో విలీనమైన హోతి కే గ్రామ ప్రజలు విలీనానికి వ్యతిరేకం గా గౌరవ హై కోర్టు కి వెళ్లి స్టే తీసుకుని రావడం తో ఎన్నికలు జరగక ప్రత్యేకధికారుల పాలన కొనసాగింది. అనంతరం హై కోర్టు లో స్టే తొలిగి పోవడం తో ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీ లతో పాటు జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలు జరిగేందుకు మార్గం సుగమమైంది. మొట్ట మొదటి సారిగా మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామలైన హోతి కే, రంజోల్, పస్తపూర్, చిన్న హైదరాబాద్, అల్లీపూర్ గ్రామాల ప్రజలు మొట్ట మొదటి సారిగా ఈ ఎన్నికల్లో ఓటు హక్కు నియోగించుకొనున్నారు. అన్నీ పార్టీ ల నాయకులు గత 15రోజులుగా మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుద లవుతుందన్న అంచనా తో అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమయ్యాయి. బీఆర్ ఎస్, బీజేపీ లు ఇప్పటికే కౌన్సిలర్ అభ్యర్థుల కోసం దరఖాస్తు లు స్వీకరించగా, అధికార కాంగ్రెస్ పార్టీ, ఎం ఐ ఎం లు పరిస్థితి ని గమనిస్తున్నాయి. ఇక ఔత్సహిక అభ్యర్థులు అప్పుడే తమకే టికెట్ ఖాయమని ప్రచారం చేసుకుంటున్నారు. ఆయా వార్డులలోని పెద్ద మనుషులను కలువడం, ఫోన్లలో పలకరిస్తూ తమకే టికెట్ ఖాయమని, తమకే మద్దతు గా ఉండాలని కోరుతున్నారు. ఇక ప్రతి పార్టీ నుండి టికెట్ కోరేవారి సంఖ్య పెరిగి, టికెట్ ఎంపిక పార్టీ నాయకులకు తలనొప్పి గా మారనుంది. కొన్ని వార్డులలో ప్రధాన రాజకీయ పక్షాలకు రెబెల్స్ ఉండే అవకాశం ఉండనుంది. ఇక ఇటీవల కొత్తగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీ కి మొదటిసారి ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 16వార్డులలో 10,832 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. ఈ మున్సిపాలిటీ చైర్మన్ స్థానం ఎస్సీ జనరల్ కు రిజర్వేషన్ కావడం తో అప్పటి వరకు చైర్మన్ స్థానం పై గురి పెట్టిన ఇతర వర్గాల నాయకులు నీరుకారీ పోయారు. మొత్తం 16 వార్డులలో ఎస్టీ జనరల్ కు ఒక స్థానం, ఎస్సీ లకు నాల్గు స్థానాలు, బి సి లకు మూడు స్థానాలను కేటాయించారు. 8స్థానాలు అన్ రిజర్వుడ్ స్థానాలు ఉన్నాయి.

# డిగ్రీ కళాశాల విద్య ప్రవేశాలపై అవగాహన



**సదాశివపేట. జనవరి 27 (సిరిన్యూస్)** : సదాశివపేటలోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 14 కళాశాల ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి విద్యార్థులతో 450 మంది హాజరయారు. డిగ్రీ కళాశాల విద్యపై ప్రవేశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఘనంగా విజయవంతమైనందుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బంగ్లా భారతి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కాలేజీ గేట్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ బాల భాస్కర్ పాల్గొని స్వయంగా అన్ని రకాల పోటీలను దగ్గరుండి పరిశీలించి ఆనందం వ్యక్తపరిచారు. ఈ పోటీలు జరుగుతున్న తీరు అనుసరించిన విధానము చాలా బాగుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి ఎంత మంది ఇంటర్మీడియట్ చదువుతున్న కళాశాల విద్యార్థులను తీసుకొచ్చి వారికి పోటీలు నిర్వహించడం, వాటిలో ఎన్నికైన విజయాతులకు విన్నర్స్ కి రన్నర్స్ కి నగదు బహుమతి ఇవ్వటం చాలా ఆనందదాయకమని జెడి అన్నారు. 14 కళాశాల ప్రిన్సిపాల్ కి విద్యార్థులు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. రాబోయే కాలంలో ఇటువంటి కార్యక్రమాలు చేసి డిగ్రీ కళాశాల విద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేరవేస్తామని, ప్రిన్సిపాల్ బంగ్లా భారతి అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 34 మందికి నగదు రూపంలో బహుమతి ఇవ్వడం జరిగింది. ఇక్కడ జరిగే రంగోలి, మెహెంది, జానపద నృత్యం, సంగీతం, నాటిక క్విజ్, కాంపిటేషన్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో మొదలగు విభాగాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర విద్యార్థులు పాల్గొని వికలాసాలు నిర్వహించే కార్యక్రమం విజయవంతమైనందుకు సహకరించినందుకు పేరుపేరునా వారందరికీ ధన్యవాదాలు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతి,యువకులకు క్రీడా పోటీలు

**హత్నూర, జనవరి 27,(సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లో (29-01-2026) నుండి (30-01-2026) వరకు (టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్) యందు సీఎం కప్ 2026 మండల స్థాయిలో క్రీడలు జారుతుతున్నాయి అని మండల ప్రజా పరిషత్ అధికారి మంగళవారం తెలిపారు. అందులో పాల్గొనే యువతి,యువకులు ఆన్ లైన్ ద్వారా వారి పేర్లు నమోదు చేసుకో గలని, క్రీడల్లో పాల్గొనే వారి ఆధార్ కార్డు, బోనఫైడ్, మేమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటో జతపరిచి గ్రామాలలో క్లస్టర్ వారిగా క్రీడలలో పాల్గొని విజయవంతం చేసుకోగలరని తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**సదాశివపేట. జనవరి 27 (సిరి న్యూస్)** :(సినీ హీరో విక్టరీ వెంకటేష్ సేన జిల్లా అధ్యక్షులు హసన్ ఆధ్వర్యంలో టీజేఏసీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ కొత్తగొల్ల సత్తయ్య యాదవ్ చేతులమీదుగా క్యాలెండర్ను ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈసందర్భంగా టీజేఏసీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ కొత్తగొల్ల సత్త యాదవ్ మాట్లాడుతూ సినీ హీరో విక్టరీ వెంకటేష్ అభిమానుడు హసన్ వెంకటేష్ వీరాభిమాని అని, అసలు తనకు తోచిన స్థాయిలో వెంకటేష్ పేరుమీద సేవలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లకావత్ సైదుల్, సంతోష్ కుమార్, రవీందర్, సత్యనారాయణ, శివ, రవి, హాజీ, నరేష్, రోయబ్, సుహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా ముగింపు





**జహీరాబాద్ జనవరి (సిరి న్యూస్)** : స్థానిక ప్రవంతి జూనియర్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు మంగళవారంతో అత్యంత వైభవంగా ముగిశాయి. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ వేడుకల్లో శతచండీ పారాయణం, రుద్ర హోమం, సరస్వతి హోమం, గణపతి హోమాలు శాస్త్రోక్తంగా, సంప్రదాయ రీతిలో నిర్వహించబడ్డాయి. ఈ మూడు రోజుల కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణంలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్స్, స్కూల్ హెడ్మాస్టర్స్, భక్తులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు

# మతిస్థిమితం లేని మహిళా అదృశ్యం



**జహీరాబాద్ జనవరి 27(సిరి న్యూస్)** జహీరాబాద్ జనవరి 27 మండల కేంద్రమైన చిరాక్ పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి. విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంగళవారం నాడు బుచినేల్లీ గ్రామానికి చెందినా సత్వార్ నస్రీన్ తండ్రి సత్వార్ ఖదీర్, వయస్సు 19 సంవత్సరాలు ఆమె చిన్నప్పటి నుండి మతిస్థిమితం లేకుండా, పిచ్చి పిచ్చి గా ప్రవర్తించేది. తేది 19.01.2026 నాడు సాయంత్రం 04:00 గంటల సమయంలో వారి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో నుండి వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు. గతంలో అదేవిధముగా రెండు సార్లు ఇలాగె ఇంట్లో నుండి వెళ్ళి పోవడంతో చిరగ్పల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, క్షేమముగా పట్టుకొని ఆమె తల్లిదండ్రులకు అప్పగించినట్టుతెలియజేశారు. ఆమె తప్పి పోయిన మతిస్థిమితం లేని మహిళా తండ్రి సత్వార్ ఖదీర్ పిర్యాదు మేరకు చిరాగ్ పల్లి పోలిస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని రాజేందర్ రెడ్డి, ఎస్ ఐ చిరాక్ పల్లి. తెలియజేశారు..

### మల్లికార్జున స్వామి మహానందిశ్వరుల ఉమామహేశ్వరుల

# జోగులాంబల దర్శనం పూర్తి



**కొల్చారం జనవరి 27 (సిరి న్యూస్):** శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రము. హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ నల్లమల అడవులలో కొండగుట్టల మధ్య గల శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రము. మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దట్టమైన అరణ్యాల మధ్య భక్తజనులను బ్రో చేందుకు వెలసిన పరమేశ్వరుని దివ్యధామం అయిన శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. స్వామి దర్శనార్థమై ప్రతి ఏటా 26 జనవరి న వెళుతున్న క్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన కొల్చారం నుండి యువత, భజన మండలి భక్తులు, ప్రజా ప్రతినిధులు జూలకంటి నాగేందర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు. నల్లమల లోతట్టు ప్రాంత మైన భౌరాపూర్ చెరువు వద్ద వెలసిన భ్రమరాంబ అమ్మ వారికి రెడ్డిరాజులు, విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో గుడి నిర్మించినట్టు చరిత్ర చెప్తున్నది. ఆదివాసీల సోదరి భ్రమ రాంబికను శివుడు వివాహం చేసుకున్నందున చెంచు గిరిజనులు శివుడిని బావగా పిలుచుకొంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. మహాశివరాత్రి రోజున పూర్వం నుంచి చెంచులే ప్రత్యేకంగా శివపార్వతులకు కల్యాణంచేసే పద్ధతి నేటికీ కొనసాగుతున్నది. ఆ కాలంలోనే ఈ ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చేవారు. శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున ఆలయం ప్రాచుర్యంలోకి రావడంతో భక్తులు శివరాత్రి సందర్భంగా అక్కడికి వెళ్తున్నారు. ఈ ఆలయంలో పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు దర్శించుకుని పూజలు చేసారని చరిత్ర చెబుతుంది. శ్రీశైల దేవస్థానాన్ని రక్షించడానికి కొందరు రాజులు ఆలయం చుట్టూ కోటలాంటి పటి ష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠములలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది. ఇంతటి మహత్తర శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు మహిళలు వెళ్లడంతో భక్తులు ప్రజలు హర్షిస్తున్నారు. ఇప్పటికే పురాతన ఆలయాలే కాకుండా నూతనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం పూర్తి కాగా పెద్దమ్మ, తిరుమలేషు ని ఆలయాలు నూతనంగా నిర్మాణం అవుతున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కొ ల్చారం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లుతుంది. కొల్చారం నుండి అశోక్ గౌడ్, సార సుదర్శన్, రాజిరెడ్డి స్వామిల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్,ఆర్కేల నాగరాజు, లక్ష్మినారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, కమ్మరి కృష్ణ మూర్తి, ఆగమయ్య, చలం రాములు, చింతల రామానుజం, భరత్ గౌడ్,వనమాల అనిల్, పార్తి గారి శేఖర్, వడ్డే రాజు,ఆశన్న గారి అంజయ్య, నేరల్ల సత్యనారాయణ, నేరల్ల మల్లయ్య, నాగరాజు స్వామి, సంజీవ్ రావు, ఆకుల సిద్దిరాములు,పాంద్ర శ్రీనివాస్, లంబాడి శ్రీను, గంధం కృష్ణ,ఎండుగుల యాదగిరి,శ్రీధర్ గౌడ్, మ్యాదరి సత్యనారాయణ, తెనుగు సహదేవ్,కోటయ్య, సంగయ్య, చాకలి శ్రీను, శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, మహానంది, యాగంటి, జోగులాంబ వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకొని టూర్ ను ముగించుకొని భగవంతుని కరుణాకటాక్షలతో తిరిగి రాత్రికి కొల్చారం చేరుకున్నారు.

# అతివేగమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం

- మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్



**పెద్ద శంకరంపేట జనవరి 27 సిరి న్యూస్ :** అతివేగం నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని వాటిని అరికట్టేందుకు అరైవ్ అలైవ్ జీవంతో గమ్యాన్ని చేరుకోండి అనే కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ అన్నారు..మంగళవారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని పద్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకు అతివేగం, నిర్లక్ష్యమే ప్రధాన కారణమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని సూచించారు. వేగ నియంత్రణ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాల ద్వారా యువతే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల రోడ్డు భద్రతపై యువతలో సానుకూల మార్పు వస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఎస్ ఐ లు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పోచయ్య శంకరంపేట పోలీస్ సిబ్బంది, ఎస్‌హెచ్‌జి మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..

### తూప్రాన్ ఈరోజు నుండే

# మున్సిపల్ నామినేషన్స్




**తూప్రాన్ జనవరి 27 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ ఎలక్షన్స్ నామినేషన్ల మంగళవారం రోజు అధికారికంగా వెల్లడించడంతో నేటి ఉదయం నుండే మొదలు కానున్నాయి నాయకులు రోజుల సంధి ఎదిరి చూడగా ఎట్టకేలకు నేటి సంధి మొదలుకానున్న నామినేషన్ల్ ఊహించిన విధంగా ఆశావహులకు రిజర్వేషన్లు రాకపోవడంతో ప్రధాన స్థానాలలో మహిళలకు రావడంతో సతీమణులనే పోటీలో దించాలని ఆలోచనలో ఉన్న నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న వైనం ఆశించిన స్థానంలో బీఫామ్ వస్తుందో లేదో అన్న భయాందోళనలో నాయకులు గ్రూపు రాజకీయాలతో పార్టీలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి మాజీ కౌన్సిలర్స్ స్థానాలలో టికెట్లు ఆశిస్తున్న మాజీలు సర్వేల ప్రకారం కొన్ని స్థానాలలో బలంగా లేకపోవడం ఒకే వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు యువ నాయకులు యువ నాయకులు ఇద్దరు నుండి ముగ్గురు పోటీలో ఉండడం నాయకులకు తలనొప్పిగా మారిన పరిస్థితులు నెలకొన్నాయి ఇరు పార్టీలలో అయోమయ పరిస్థితులు ఇంకొక పార్టీ అయితే అభ్యర్థులు లేకపోవడంతో ఎలాగైనా ఎవరినో ఒకరిని బరిలో దింపాలన్న ఆలోచనలో ఉన్నారు ముఖ్యంగా చైర్మన్ స్థానం ఓసి మహిళకు రావడంతో జనరల్ స్థానాలలో కూడా సతీమణులనే పోటీలో దించాలని ఆలోచనలో ఉన్న నాయకులు రిజర్వేషన్స్ రాక మునుపు బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్ పదవి కోసం భారీ మొత్తంలో ఎంతైనా ఖర్చు పెట్టడానికి నేనంటే నేను అని పోటీపడ్డారు కానీ ఎట్టకేలకు ఓసి మహిళ రిజర్వేషన్ రావడంతో ఐదు సంవత్సరాల సేవ చేయడం ఆశ నిరాసేన ఐదేళ్లపాటు ఉత్తదేన అంటూ బంగపడుతూ తల కొట్టుకుంటున్న నాయకులు ఇంత కష్టకాలంలో పోటీపడి పోరాడి గెలిచేది ఎవరు ఓడేది ఎవరు చైర్మన్ స్థానం దక్కేది ఎవరికి అన్నది ఓటర్ మహాశయులు ఇచ్చే తీర్పు కోసం ఎదురు చూడాల్సిందే అంటున్న విశ్లేషకులు

# జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఆందోళన

- సమయానికి బస్సులు లేకపోవడంతో
- విద్యార్థుల భవిష్యత్తు కంటే ఆర్టీసీకి ఆదాయం ముఖ్యమా



**నర్సాపూర్ జనవరి 27 ( సిరి న్యూస్) :** పాఠశాలకు పోవడానికి ఆర్టీసీ బస్సులు సమయానికి లేకపోవడంతో జక్కపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం ఉదయం నర్సాపూర్ బస్ బస్టాండ్ లో విద్యార్థులు ఆందోళన చేశారు జక్కపల్లి మోడల్ స్కూల్ కు ప్రతిరోజు విద్యార్థులు ఉదయం ఆర్టీసీ బస్సులలో వెళ్లుతారు మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్ లేకపోవడంతో విద్యార్థులు బస్టాండ్ లో ఉన్న కంట్రోలర్ అడగగా మేడారం జాతరకు వెళ్లాయి బస్సులు లేవు మీ ఇష్టం ఉంటే వెళ్ళండి లేదంటే ఉండండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో బస్సులు లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులకు బస్టాండ్ ఆందోళన చేశారు వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యార్థుల చదువు పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆర్టీసీ కి బస్సు పాస్ రూపంలో డబ్బులు ఇచ్చాము బస్ పాస్ కట్టి మేము డబ్బులకు ఆటోలో వెళ్లాలా.. ఆర్టీసీకి ఆదాయం ముఖ్యమ విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమా అని ప్రశ్నించారు సాయంత్రం పాఠశాల నుండి రావడానికి ఆటోలు ఉండవని మేడారం జాతరకు ఉన్న శ్రద్ధ విద్యార్థుల పై లేదు అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని బస్సుల సౌకర్యం పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# రైతులు విద్యుత్ మర్మత్తులు చేయొద్దు

- మరమ్మత్తులు ఉంటే సమాచారం అందిచాలి
- ప్రజా బాటతో సమస్యలు పరిష్కారం
- కౌడిపల్లి విద్యుత్ అధికారుల ప్రజా బాట
- డీఈ రామేశ్వర స్వామి
- విద్యుత్ అధికారులతో గ్రామంలో చర్చించిన సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్

**కౌడిపల్లి జనవరి 27 ( సిరి న్యూస్) :** <ప్రజా బాట తో గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలు తీరుతాయని, గ్రామాలలో రైతులు పంట పొలాల వద్ద విద్యుత్ మరమ్మత్తులు సొంతగా చేసుకోవద్దని విద్యుత్ అధికారులకు సమాచారం అందిస్తే అధికారులే వచ్చి పనులు చేపడతారని విద్యుత్ డీ ఈ రామేశ్వర స్వామి రైతులకు సూచించారు. విద్యుత్ అధికారుల ప్రజా బాటలో భాగంగా మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలో డి ఈ రామేశ్వర స్వామి , ఏ ఈ యాదగిరి తో కలిసి గ్రామంలో గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ కలిసి పర్యటించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ గ్రామంలో గల విద్యుత్ సమస్యలను డి ఈ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డి ఈ రామేశ్వర స్వామి మాట్లాడుతూ.... గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ప్రజా బాట కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం ,గురువారం శనివారం లలో గ్రామాలలో విద్యుత్ అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కా రానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొంతమంది రైతులు నేరుగా గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్ల వద్ద సొంతగా రిపేరు చేయడం జరుగుతుందని అలా రైతులు రిపేర్లు చేయవద్దని సూచించారు .సమాచారం అందిస్తే వెంటనే విద్యుత్ అధికారులు వచ్చి పరిష్కరిస్తారని అన్నారు.కౌడిపల్లి కి సంబంధించి గ్రామానికి అవసరమయ్యే ట్రాన్స్ఫార్మర్ లు, విద్యుత్ స్తంభాలు వెంటనే ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా డి ఈ రామేశ్వర స్వామిని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామానికి అవసరమయ్యే ట్రాన్స్ఫార్మర్లు ,స్తంభాలు కావాలని వినతి పత్రం అందజేశారు, డి ఈ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, లైన్మెన్ శివ, వార్డు సభ్యులు దేవేందర్, ప్రశాంత్, సందీప్ కుమార్, మురళి,మక్బూల్, నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, నాండ్ల వెంకటేష్ గుప్తా ,రాగుల భూమయ్య పటేల్, పాష, అశోక్, బద్య నాయక్, ఫక్రుద్దీన్,షఫీ, కారోబర్ ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.







# శేరిపల్లిలో సిందూరం పూజా కార్యక్రమం







**నార్సింగి, జనవరి 27 (సిరి న్యూస్) :** మెదక్ కు చెందిన ప్రభాకర్ శర్మ పంతులు దీక్షబూని ఆదరణ లేని 108 హనుమాన్ దేవాలయాల్లో చందన సింధూరం పూజా కార్యక్రమాలు నిర్వహించి నిత్య పూజలు అందుకునేలా చేయాలని ఒక మంచి ఉద్దేశంతో దాదాపు ఇప్పటివరకు 26 గ్రామాల్లో పూజలు అందుకోని పురాతన హనుమాన్ విగ్రహాలకు చందన సింధూరం ఏర్పాటులో భాగంగా మంగళవారం నార్సింగ్ మండలంలోని శేరిపల్లి గ్రామంలో వీర హనుమాన్ విగ్రహం వద్ద సింధూర చందనం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ కు చెందిన హనుమాన్ భక్త బృందం, స్థానిక సర్పంచ్ సంతోష గౌండాస్వామి పాల్గొని ఘనంగా సింధూర చందన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ 108 హనుమాన్ సింధూర పూజలు ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆపేది లేదని, ఎట్టి పరిస్థితులలో పూజలకు నోచుకో లేని హనుమాన్ విగ్రహాల కు సింధూర పూజ నిర్వహించి, ప్రతిరోజు పూజలు నిర్వహించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పురోహితులు నిత్య పూజలు చేస్తూ గుళ్ళు గోపురాలు బాగుండే విధంగా చూస్తూ హిందువులే బ్రాహ్మణులకు జీవనాధారం అని హిందూ ధర్మాన్ని కాపాడేందుకు పురోహితులు కృషి చేయాలని తెలిపారు. పురోహితులు పెళ్లిళ్లు పేరంటాలు చేసుకుంటూ కొన్ని గ్రామాలలో దేవాలయాలను మర్చి పోతిన్నారని, ఇప్పటికైనా పురోహితులు దేవాలయాలలో నిత్య పూజలు చేస్తూ హిందూ ధర్మాన్ని కాపాడాలని, రాష్ట్రంలో ఎక్కడైనా పూజకు నోచుకొని హనుమాన్ విగ్రహాలు ఉంటే తమకు తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంతోష గౌండా స్వామి యాదవ్, ఫ్యాక్టరీ హనుమాన్ ఆలయ పూజారి (పిల్లి కొట్యాల) కరణం ప్రభాకర్ శర్మ , బోనగిరి చంద్రశేఖర్, ఆంజనేయులు, యాదగిరి గౌడ్, శ్రీనివాస్, రాజు చారి, నాగరాజు, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, వార్డు సభ్యులు అరుణ్ యాదవ్, నవీన్, శ్రీనివాస్, గ్రామస్తులు అయ్యవారి లక్ష్మణ్, కాళీ చరణ్, రామా గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

